షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 318 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 4 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 318 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 4 October 2024 PAGES : 8 PRICE : 5/-



## తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

- ధర్మాసనం మరో కేసులో బిజీగా ఉండడం వల్ల సొలిసిటర్ జనరల్ విజ్ఞప్తి మేరకు కేసు విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.
- శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేపడుతామని న్యాయమూర్తులు ఉత్తర్వులు జారీ
- ప్రత్యేక దర్యాప్తు బృందం కొనసాగించాలా ? లేంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలా అని కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరిన సుప్రీం కోర్టు

## రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది

- మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే
- వైసీపీ కార్యకర్తలు భయపడక్కర్లేదు..
- వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పించిన వైసీపీ అధినేత
- చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయి
- వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని వ్యాఖ్య
- గత ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం
- నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయి



**అమరావతి**

రాష్ట్రంలో అధికార దుర్వినియోగం అవుతుందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత చాలా ముఖ్యమని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు అండగా నిలబడగాలని వ్యాఖ్యానించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీ, ఇతర నాయకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు వైఎస్ జగన్ భరోసా కల్పించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీ, ఇతర నాయకులతో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు వైఎస్ జగన్ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందని, మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయత, వ్యక్తిత్వం అనేవి చాలా ముఖ్యమని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే అదే మనల్ని - మిగతా3లో



## జైలు ఖైదీల్లో కులవివక్ష సరికాదు

- జైళ్లలో కుల వివక్షపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు
- అన్ని కులాలకు చెందిన ఖైదీలను మానవత్వంతో, సమానంగా చూడాలి
- పని విషయంలో సమాన హక్కు కల్పించాలి
- షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది

# సనాతన ధర్మంపై దాడి చేస్తే.. సత్తా చూపిస్తాం

- దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి
- రాముడిని తిడితే నోరెత్త కూడదు.. మనది లౌకికవాద దేశమంటారు
- సెక్యులరిజం అనే పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు
- రాముడు ఉత్తరాది దేవుడా? మన దేవుడు కాదా?: పవన్ కల్యాణ్
- తిరుపతిలో వారాహి సభ హాజరైన పవన్ కల్యాణ్
- మన దేశ మూల సంస్కృతికి శ్రీరాముడు వెన్నెముక అని వ్యాఖ్యలు



**తిరుపతి**

తనకు ఏ పార్టీపై పగలు, ప్రతీకారాలు ఉండవని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఎన్నో అవమానాలు చూశా..భరించానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు దాటిందన్నారు. ఈ వంద రోజుల్లో బయటకు రాలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టామని తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతిలో ఏర్పాటు చేసిన వారాహి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తిరుమలలో వెంకన్నకు అపచారం జరిగితే మాట్లాడకుండా ఉంటామా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతీది రాజకీయం, ఓట్ల కోసమేనా? అంటూ వైసీపీ చేసిన విమర్శలను దృష్టిలో పెట్టుకొని పవన్ కొంత అసహనం - మిగతా3లో



## నవగ్రహాలు దాటించి మరీ తరిమికొట్టారు

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి
- జగన్ ఖాళీగా కూర్చోలేక ప్రభుత్వంపై కాలుష్యం చిమ్ముతున్నారు
- అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల నోటి కాడి కూడు లాగేసిన జగన్..
- చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారనటం సిగ్గుచేటు.
- ఐదేళ్లలో బటన్ నొక్కుడు పేరుతో ప్రజలకు ఇచ్చినదాని కంటే జగన్ బొక్కిందే ఎక్కువ

**అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఖాళీగా కూర్చోలేక ప్రభుత్వంపై కాలుష్యం చిమ్ముతున్నారని మండిపడ్డారు. అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల నోటి కాడి కూడు లాగేసిన జగన్.. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారనటం సిగ్గుచేటన్నారు. ఐదేళ్లలో బటన్ నొక్కుడు పేరుతో ప్రజలకు ఇచ్చినదాని కంటే - మిగతా3లో

# ఆర్థిక పురోగతి సాధించాలి



- ప్రతి శాఖలో కొత్త పాలసీ
- అందుకనుగుణంగా అమల్లోకి కొత్త పాలసీలు
- అయిదేళ్లలో ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి రేటు తగ్గింది
- జీఎస్డీపీపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయి... దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యింది. ప్రస్తుతం ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నాం.. వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వద్ధి పై తిచివాయలంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా - మిగతా3లో



## హెచ్‌సీఏలో 20 కోట్ల ఫ్రాడ్

- అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు
- 2020 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్లో పలు ఫిర్యాదులు
- కాంగ్రెస్ నాయకుడికి దర్యాప్తు సంస్థ సమన్లు పంపడం ఇదే మొదటిసారి.
- నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఆర్ నమోదు




## మతస్వేచ్ఛపై యూఎస్‌సీఐఆర్ఎఫ్ నివేదిక

- ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్
- యూఎస్‌సీఐఆర్ఎఫ్ ప్రేరేపిత కథనాలతో తప్పుడు ప్రచారం చేస్తోందన్న భారత్
- ఇది రాజకీయ అజెండాతో కూడిన పక్షపాత సంస్థ అని విమర్శ
- కుట్రపూరిత నివేదికను తాము తిరస్కరిస్తున్నామన్న విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# ఆర్థిక పురోగతి సాధించాలి

-మొదటిపేజీ తరువాయి

శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 2014%-%15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వద్ధి 13.21 శాతం ఉండగా..గత ప్రభుత్వంలో అది 9.06 శాతం



మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వద్ధి పడిపోయి.....ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే...గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని....వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. జనవరిలో 4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామని వెల్లడించారు.

# సనాతన ధర్మంపై దాడి చేస్తే.. సత్తా చూపిస్తాం

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు. అయితే ఇది చాలా కీలకమైన సభ అని ఆయన పేర్కొన్నారు. మీతో జేజేలు కొట్టించుకోవడానికి తిరుపతి రాలేదన్నారు. మీతో గొడవ పెట్టుకోవడానికి ఇక్కడికి వచ్చానని చెప్పారు. సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికి తిరుపతికి వచ్చానని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు.

ఒక డిప్యూటీ సీఎంగానో.. జనసేన పార్టీ అధ్యక్షుడిగానో ఇక్కడికి రాలేదన్నారు. హిందూవుగా.. భారతీయుడిగా ఇక్కడి వచ్చానని తెలిపారు. తిరుపతిలో కల్తీ ప్రసాదం పెట్టారని విమర్శించారు. ఇది ఎన్నికల సమయం కాదు.. సినిమా సమయం కాదన్నారు. ఇది భగవంతుడి సమయం అని ఆయన స్పష్టం చేశారు. ఇతర మతాలను చూసి నేర్చుకోవాలన్నారు. సనానత హైందవ ధర్మానికి మనం గౌరవం ఇవ్వడం లేదని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. రాముడిని తిడితే నోరెత్త కూడదు.. మనది లౌకికవాద దేశమంటారన్నారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే.. వాళ్లు వదిలేస్తారా? అని ప్రశ్నించారు. లౌకిక వాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారని పేర్కొన్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు కూడా లేదన్నారు.

సెక్యులరిజం అనే పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. భిన్నత్వంలో ఏకత్వమంటే.. అన్ని మతాలను కలుపుకు వెళ్లడమని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మిగతా మతాలపై దాడి జరిగితే.. ప్రముఖులంతా మాట్లాడతారన్నారు. తప్పని తెలిసి కూడా మాట్లాడడం ఇంకా తప్పని ఆయన చెప్పారు. సనాతన ధర్మాన్ని అంతం చేయాలని కొంత మంది అంటున్నారని తెలిపారు. సనాతనధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారని చెప్పారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినిపించవని ఆయన వ్యంగ్యంగా



అన్నారు. బంగ్లాదేశ్ ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకున్నా.. ఎవరు మాట్లాడరన్నారు. మనం పళ్లు బిగువున బాధ భరించాలా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. మన సమాజంలో ఐక్యత లేకపోవడమే అందుకు కారణమన్నారు.

హిందూ సమాజాన్ని కులాలు, ప్రాంతాల వారీగా విభజించారని చెప్పారు. హిందువులంతా ఏకమయ్యే సమయం అసన్నమైందన్నారు. మన మతం గురించి మాట్లాడుకోవాలంటే..భయపడే పరిస్థితికి వచ్చామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మానికి రంగు, వివక్ష లేదు.. ఇదంతా గతంలో మెకాలే తీసుకువచ్చిన వివక్ష అని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గుర్తు చేశారు.

**రాముడు ఉత్తరాది దేవుడా? మన దేవుడు కాదా?**

యావత్ దేశం శ్రీరాముడ్ని పూజిస్తుందని అన్నారు. కానీ శ్రీరాముడ్ని పాదరక్షలతో కొట్టి ఊరేగిస్తుంటే మనం చూస్తూ ఊరుకుందామా? గదుల్లో కూర్చుని ఏడుద్దామా? అని ప్రశ్నించారు. రామతీర్థంలో రాముడి తలనరికేస్తే ఏం చేశాం?... లోలోపలే తిట్టుకున్నాం... ఎందుకంటే, మన మాటలు ఎవరన్నా వింటే మనల్ని మతోన్మాదులు అనుకుంటారని భయం... అంటూ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. రాముడు ఉత్తరాది దేవుడు, ఆర్యుడు అనే తప్పుడు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతుంటారు... మనం భయంతో మాట్లాడం... ఈ దేశ మూల సంస్కృతికి వెన్నెముక శ్రీరాముడు. రాముడు ఉత్తరాది దేవుడా? మనందరి దేవుడు కాదా? రాముడు ఏ ఛాయలో ఉంటాడు... నీలమేఘచ్ఛాయలో ఉంటాడు, కృష్ణుడు నీలమేఘచ్ఛాయలో ఉంటాడు, కాళికాదేవి నల్లని రంగులో ఉంటుంది అని పవన్ వివరించారు.

"సనాతన ధర్మానికి వర్ణ వివక్ష లేదు. ఇవన్నీ మెకాలే తీసుకువచ్చిన రంగులు. కుహనా లౌకికవాదులకు ఒకటే చెబుతున్నా... మీ సిద్ధాంతాలను మాపై రుద్దకండి. అయోధ్య రామ జన్మభూమిలో శ్రీరాముడి ప్రతిష్ఠాకార్యక్రమం జరుగుతుంటే దేశ ప్రతిపక్ష నేత 'నాచ్ గానా' కార్యక్రమం అని అవమానించారు... దీనిని ఏ హిందువు కూడా ప్రశ్నించరా? మన రాముడిపై వాళ్లు జోకులు వేస్తుంటే చూస్తూ కూర్చోవాలా? రామాయణం కల్పవృక్షం అంటే... కాదు, అది విషవృక్షం అన్నారు... మరి మాకు కోపాలు రావా?" అంటూ పవన్ ఆవేశపూరితంగా ప్రసంగించారు.

**వారాహి డిక్లరేషన్‌లో ముఖ్యాంశాలు**

సనాతన ధర్మ పరిరక్షణ కోసం అవిశ్వాసాలకు భంగం కలుగ చేసే చర్యలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా అమలయ్యేలా బలమైన చట్టాన్ని తక్షణమే తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆ చట్టాన్ని అమలు చేసేలా జాతీయ, ఏ మతానికి, ఏ ధర్మానికైనా భంగం వాటిల్లినా ఒకేలా స్పందించేలా లౌకికవాదాన్ని పాటించాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు ప్రతి ఏడాది నిధులు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు.

అలాగే ఆలయాల్లో నిత్యం జరిగే నైవేద్యాలు, ప్రసాదాల్లో వినియోగించే వస్తువుల స్వచ్ఛతను ధృవీకరించే విధానాన్ని సైతం అమల్లోకి తీసుకు రావాలని పవన్ కల్యాణ్ తెలిపారు. ఇక ఆలయాలు కేవలం అధ్యాత్మిక కేంద్రాలుగానే కాకుండా విద్యా, కళా కేంద్రాలుగా, ఆర్థిక కేంద్రాలుగా, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమ కేంద్రాలుగా పూర్తిస్థాయిలో రూపుదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని పవన్ కల్యాణ్ అన్నారు.

# దూరమైన సొంత సామాజిక వర్గం

**కర్నూలు :** జగన్ రెడ్డి సామాజిక వర్గం ఆదరించలేదా? అభిమానం ఉన్న జనాలతో ఓట్లు వేయించ లేదా? ఇంతటి ఓటమికి రెడ్డి సామాజిక వర్గమే కారణమా? అంటే అవుననే సమాధానం వస్తోంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లాంటివారు ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అన్నాక గెలుపు ఓటములు సహజం. కానీ రెడ్డి సామాజిక వర్గం సుదీర్ఘకాలం కాంగ్రెస్ వెంట నడిచింది. రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచింది. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యమిచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తూ వచ్చింది. అదే సమయంలో వైసీపీ ఉన్నతికి కృషి చేసిన రెడ్డి సామాజిక వర్గాన్ని మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. చివరకు వారు ప్రాబల్యం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పిటిసి, చివరకు సర్పంచ్ పదవుల్లో సైతం వేరే సామాజిక వర్గాల వారికి కూర్చోబెట్టింది. అది అంతిమంగా రెడ్డి సామాజిక వర్గంలో ఆగ్రహానికి కారణమైంది. తమ వరకు ఓకే కానీ.. కేదార్ తో కానీ.. ప్రజలతో కానీ ఓటు వేయించేందుకు ఆ సామాజిక వర్గం నేతలు ఇష్ట పెట్టుకోలేదు. దాని ఫలితమే వైసీపీకి ఘోర పరాజయం.ఈ ఎన్నికల్లో 90 శాతం కమ్మ సామాజిక వర్గం టిడిపికి మద్దతు తెలిపింది. మద్దతు తెలపడమే కాదు స్వయంగా రంగంలోకి దిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్మలు రంగంలోకి దిగి ఎలక్షన్ క్యాంపెయిన్ చేశారు. భారీగా నిధులు సమకూర్చారు. ఈసారి కానీ టిడిపి రాకుంటే కమ్మ సామాజిక వర్గం ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని భయపడ్డారు. అందుకే తామే అభ్యర్థుల మన్న రీతిలో రంగంలోకి దిగారు. సామాజిక వర్గ పరంగా విభేదాలు ఉన్న కాపు సామాజిక వర్గాన్ని కలుపుకొని వెళ్లారు. కానీ ఆ స్థాయిలో రెడ్డి సామాజిక వర్గం పని చేయలేదు. 2019లో



అదే పని చేసిన రెడ్డి సామాజిక వర్గానికి ఐదేళ్లపాటు ఎటువంటి న్యాయం చేయలేదు జగన్.సాధారణంగా రెడ్డి సామాజిక వర్గంలో నేతలు అధికం. ముఖ్యంగా రాయలసీమలో దశాబ్దాల పాటు రాజకీయ పునాది వేసుకున్నాయి కొన్ని కుటుంబాలు. అయితే జగన్ అధికారంలోకి వచ్చాక సోషల్ ఇంజనీరింగ్ పేరిట పెద్ద ఎత్తున బీసీలకు పదవులు ఇచ్చారు. ఎస్సీ ఎస్టీలకు సైతం అధిక ప్రాధాన్యం ఇచ్చారు. అదే సమయంలో రిజర్వేషన్ల పేరిట రెడ్డిల ప్రాధాన్యత తగ్గించారు. దీంతో ఆ సామాజిక వర్గంలో నాయకత్వం తగ్గింది. నాయకత్వ పటిమను క్రమేపి తగ్గించేశారు. వైసీపీని గెలిపించేందుకు అహోరాత్రులు శ్రమించిన తమ విషయంలో.. జగన్ అలా ప్రవర్తించేసరికి రెడ్డి సామాజిక వర్గంలో ఒక రకమైన నిర్లిప్తత ప్రారంభమైంది. తమకు తాము వైసీపీ మద్దతు దారులుగా నిలిచినా.. క్యాడర్ తో పాటు ప్రజలను ఒప్పించేందుకు వారి మనసు అంగీకరించలేదు. అందుకే ఈ ఎన్నికల్లో రెడ్డి ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో సైతం వైసీపీకి వచ్చిన ఓట్లు అత్యల్పం.తాజాగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి నాయకుడిగా 20 సంవత్సరాల శ్రమ ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలాంటి నాయకుడికి సోషల్ ఇంజనీరింగ్ పేరుతో తప్పించి.. వేరే వారికి అప్పగిస్తే కచ్చితంగా బాధ కలుగుతుంది. అదే పెయిన్ రెడ్డి సామాజిక వర్గం నేతలు ఎదుర్కొన్నట్లు కేతిరెడ్డి చెప్పుకొచ్చారు. రాజకీయ ప్రాబల్యం కోల్పోయిన వారి పరిస్థితి దిగజారుతుందని.. ఆ పరిస్థితికి జగన్ ఆలోచనలే కారణం అన్నట్టు తప్పు పట్టారు కేతిరెడ్డి. మొత్తానికైతే జగన్ వైఫల్యాన్ని ఇప్పుడు రెడ్డి సామాజిక వర్గం ఎత్తిచూపుతుండడం విశేషం. దీని నుంచి అయినా జగన్ గుణపాఠాలు నేర్చుకుంటారో? లేదో? చూడాలి.

## తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

**ఢిల్లీ :** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ ప్రారంభమయ్యింది. ధర్మాసనం మరో కేసులో బిజీగా ఉండడం వల్ల సొలిసిటర్ జనరల్ విజ్ఞప్తి మేరకు కేసు విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. భక్తుల మనోభావాలను, తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు చేశారంటూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, టీటీడీ మాజీ చైర్మన్ , వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డితో పాటు మరో ఇద్దరు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరపాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ధర్మాసనానికి మరో ముఖ్య కేసు ఉన్నందున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుంది. రేపు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేపడుతామని న్యాయమూర్తులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసు దర్యాప్తునకు ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం కొనసాగించాలా ? లేంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలా అని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది.

## నవగ్రహాలు దాటించి మరీ తరిమికొట్టారు..

-మొదటిపేజీ తరువాయి

జగన్ బొక్కిందే ఎక్కువని విమర్శించారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేయబట్టే.. ప్రజలు మిమ్మల్ని నవగ్రహాలు దాటించి తరిమికొట్టారంటూ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. జగన్ లాగా తాము ప్రజలను మోసం చేయమని.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి వైసీపీకి సూపర్ స్ట్రోక్ ఇస్తామని స్పష్టం చేశారు. కేసుల గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే పాపంగా ప్రజల నుంచి ప్రతిపక్షాల వరకు గత ఐదేళ్ళలో వేలాదిగా అక్రమ కేసులు మోపింది ఎవరు అని ప్రశ్నించారు. ఉచిత ఇసుక రద్దు చేసి ఇసుక మాఫియాతో కోట్లు కొల్లగొట్టింది జగనే అని... తాము ఉచిత ఇసుక ఇస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయం.. ధర్మం గురించి జగన్ మాట్లాడుతుంటే ఆ పదాలు సిగ్గుపడుతున్నాయంటూ మంత్రి డోలా శ్రీబాల వీరాంజేయస్వామి వ్యాఖ్యలు చేశారు.



**పిచ్చిపట్టినట్టుగా జగన్ వ్యవహార శైలి: మంత్రి అనగాని**

అధికారం లేక పిచ్చిపట్టినట్లుగా జగన్ వ్యవహరిస్తున్నారని.. అందుకే అప్పుడే ఎన్నికల గురించి మాట్లాడుతున్నారని మరో మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. గత అరాచక ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రజాస్వామ్య ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు ఖచ్చితంగా గమనిస్తున్నారని తెలిపారు. నాసిరకం మద్యం తాగించి వేల మంది ఆడపడుచుల తాళిబొట్లు తెంచిన జగన్ రెడ్డి... మద్య నియంత్రణపై మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. జగన్ రెడ్డి తానిచ్చిన హామీల్లో కేవలం 12 శాతం మాత్రమే అమలు చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన 150 పథకాలను రద్దు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే ఐదు హామీలను నేరవేర్చిందన్నారు. జగన్ రెడ్డి 13 లక్షల కోట్ల రూపాయల అప్పులను ఇచ్చినప్పటికీ వీలైనంత త్వరగా ఇచ్చిన వాగ్దాలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడంతో పాటు ఒకటో తేదీనే ఇస్తుండడంతో అవ్వాతాతలందూ చంద్రబాబే తమ పెద్ద కొడుకని ఆనందంలో ఉన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది...

-మొదటిపేజీ తరువాయి

తర్వాత విజయతీరానికి చేరుస్తుందని కార్యకర్తలతో అన్నారు.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిందని జగన్ తెలిపారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలపై క్రమంగా ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని అన్నారు.



వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందన్న జగన్.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని విమర్శించారు. చంద్రబాబు మోసాలపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతుందని అన్నారు. నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో పరిస్థితులు దిగజారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఓపికతో ముందుకు సాగాలని.. ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. ప్రజల తరఫున పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వైసీపీ కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. గొంతులు నొక్కడానికి, అణచివేయాలన్న ధోరణితో కేసులు పెడుతున్నారని.. వీటికి భయపడాల్సిన అవసరం లేదని వైసీపీ కార్యకర్తలకు జగన్ సూచించారు. తనను 16 నెలలు జైలులో పెట్టారని.. తనను హింసించినట్లుగా ఎవ్వరినీ కూడా హింసించి ఉండరని అన్నారు. అయినా ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగామని చెప్పారు. కేసులు పెట్టడం మినహా వారు చేసేదేమీ ఉండదని ఎద్దేవా చేశారు. రెడ్ బుక్ ఏదైనా పెద్ద విషయమా? అదేదో గొప్ప విషయం అన్నట్లు వ్యవహరిస్తున్నారని టీడీపీ నాయకులపై మండిపడ్డారు. ఇలా అయితే ప్రతి ఒక్కరూ రెడ్‌బుక్ రాసుకుంటారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇప్పుడు అన్యాయమైన పాలన కొనసాగుతోంది.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.

## మతస్వేచ్ఛపై యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ నివేదిక

భారత్‌లో మతస్వేచ్ఛపై దాడి జరుగుతోందంటూ యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ [illegible] (యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) నివేదికపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ నివేదిక పక్షపాతంతో రూపొందించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మండిపడింది. భారత్‌పై యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ ప్రేరేపిత కథనాలను వండి వార్చుతోందని ఆరోపించింది. భారత్‌కు సంబంధించినంత వరకు ఆ సంస్థ తప్పుగా ప్రచారం చేస్తోందని తెలిపింది. యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ నివేదికపై మా అభిప్రాయం అందరికీ తెలుసునని, ఇది రాజకీయ అజెండాతో కూడిన పక్షపాత సంస్థ అని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ఇలాంటి కుట్రపూరిత నివేదికను తాము తిరస్కరిస్తున్నామన్నారు. ఇలాంటి నివేదికలు ఇవ్వడం యూఎస్‌సీఐఆర్‌ఎఫ్‌ని మరింత అప్రతిష్ఠపాలు చేస్తుందన్నారు. ఇలాంటి కుట్రపూరిత అజెండాలకు యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ దూరంగా ఉండాలని సూచించారు. అమెరికాలో అంతర్గతంగా ఉన్న మానవ హక్కుల సమస్యలను పరిష్కరించడంపై యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ దృష్టి సారిస్తే బాగుంటుందని హితవు పలికారు.



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రాణాలైనా అర్పిస్తాం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటులో

ఎటువంటి పాత్ర లేని బిజెపికి అమ్మే హక్కు ఎక్కడిది

కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే ప్రైవేటీకరణ

త్యాగ ధనుల త్యాగాలను విస్మరించవద్దు

విశాఖ ఉక్కు జోలికి వస్తే తగిన గుణపాఠం తప్పదు

సైల్ (ఎస్ఏఐఎల్)లో కలిపి తగిన నిధులు కేటాయించాలి

రూ.3.50 లక్షల కోట్ల మార్కెట్ విలువైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని

కేవలం రూ.13 వందల కోట్ల బుక్ వాల్యూకు తనకి ఆప్తులైన

కార్పొరేట్లకు కట్ట పెట్టాలని చూడటం దేశద్రోహమే

నిరసన దీక్షలలో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన వక్తలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

ప్రాణాలైనా అర్పిస్తాం విశాఖ బుక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అని పలువురు వక్తలు అన్నారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా చేపట్టిన నిరసన కార్యక్రమం గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. మూడవ రోజు కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కౌలు రైతుల సంఘాల నాయకులు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా ఆంధ్రప్రదేశ్ రైత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు వ్యవహరించారు.నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించిన సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ 32 మంది విద్యార్థుల బలిదానంతో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సాధించుకున్నారన్నారు. 60 దశకం లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నాలుగు ఉక్కు ఫ్యాక్టరీలు ఉత్తర భారత దేశంలోనే ఉన్నాయని, దక్షిణ భారత దేశంలో ఉక్కు పరిశ్రమ ఆవశ్యకత ఉందని, దానికి అనువైన ప్రదేశం విశాఖ పట్టణమేనని, విశాఖ పోస్టు కూడా కలిసి వచ్చే అంశంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారన్నారు. నాటి రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపింది అన్నారు.అయితే నాటి కేంద్ర ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేయడంతో 1967లో సిపిఐ కి చెందిన 30 మంది శాసనసభ్యులు, సిపిఎం కు చెందిన 22 మంది శాసనసభ్యులు, మరో 15 మంది స్వతంత్ర పార్టీల, ఇండిపెండెంట్ శాసనసభ్యులతో పాటుగా ఉదయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ఏడుగురు లోక్ సభ సభ్యులు రాజీనామాలు చేశారన్నారు. అప్పటికి కేంద్రం స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉగ్రరూపం దాల్చింది అన్నాడు. 32 మంది విద్యార్థులు తమ ప్రాణాలను బలి ఇచ్చారన్నారు. చివరికి ప్రజా పోరాటాలకు ప్రభుత్వం తలవంచకు తప్ప లేదన్నారు. 1970 ఏప్రిల్ 17న స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన చేశారన్నారు. 1971 జనవరి 20న పైలాన్ ను ఆవిష్కరించారు అన్నారు. 1971లో శంకుస్థాపన జరిగినప్పటికీ నిర్మాణానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదన్నారు. 1978లో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం మొట్టమొదటిసారి రూ. 1000 కోట్లు విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణానికి బడ్జెట్లో కేటాయించిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణంలో అసలు ఎటువంటి పాత్ర లేని బిజెపికి, నేడు అమ్మే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. కేవలం తన అనుకూల కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే కేంద్రంలోని బిజెపి ఉవ్విళ్ళూరుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తన ఆలోచనలను విరమించుకోవాలని హెచ్చరించారు. (తరువాయి 4లో...)

## ఉపాధి కల్పనలో ఏపిఓ మౌనం ఎందుకు?



జిల్లా అధికారుల మాట లెక్కచేయని ఏపిఓ

పని కావాలి అని కోరినా పని కల్పించని ఏపీవో



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, అక్టోబర్ 3)

మండలంలో ఉపాధిహామీ ఏపిఓ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా పుల్లలచెరువు మండల ఉపాధిహామీ అధికారులు అడుగులు వేస్తున్నారు. గ్రామాల్లో కూలీలు పని కల్పించండి అని ఎన్ని సార్లు అడిగిన ఉపాధిహామీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. మండలంలో 15,300 మంది ఉపాధి కూలీలు ఉండగా ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వచ్చిన ఇంతవరకు ఒక్కరోజు కూడా ఉపాధి పని జరగలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుల్లలచెరువు గ్రామం నుంచి కొంత మంది ఉపాధి కూలీలు ఉపాధిహాని మండల అధికారిని పని కల్పించమని కోరగా ఈవారం వచ్చేవారం పెడతాము అని రోజులు దాటవేస్తు పోతున్నారని కూలీలు అంటున్నారు. గ్రామాలలోని ఉపాధిహామీ కూలీలు ఉపాధిహామీ పథకం పనులు లేక పొట్ట చేతపట్టుకుని పెట్టే నెత్తిన పెట్టుకొని ఊరు వదలి వలస బాట పడుతున్నారు. ఈ వలసలు ఆగిపోవాలంటే అధికారులు శ్రద్ద తీసుకొని గ్రామాలలో ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కల్పిస్తే కొంతవరకైనా వలసలు అరికట్టవచ్చని కొంతమంది వలసలు వెల్లెవారు అంటున్నారు. పుల్లలచెరువు మండలంలో ఉపాధిలేక కూలీలు ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేసి పోతున్నారు. సొంత ఊరిలో పనులు లేకపోవడంతో కూలీ పనుల కోసం తమిళనాడు,తెలంగాణ, రాష్ట్లలకు మరియు ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణ, కర్నూలు జిల్లాలకు గ్రామాలు వదలి వేల సంఖ్యలో వలస వెళ్తున్నారు.ఆరు నెలల పాటు దొరికే పనుల కోసం కుటుంబాలతో కలసి వలస వెళ్ళవలసి వస్తుందని అంటున్నారు.తల్లిదండ్రులు పనులకు పోతే.. దిక్కుతోచని పిల్లలు చెట్ల కింద పడిగాపులు పడుతూ ఎప్పుడు వస్తారా అని ఎదురు చూడాల్సిన పరిస్థితిలుగా ఉన్నాయి.తమ పిల్లల భవిష్యత్ వలసల్లోనే వాడిపోతున్నయని ఇంటివద్ద ఉండి తమ పిల్లలను బడికి పంపించుకుని వారికి మంచి భవిష్యత్ ఇవ్వలేక పోతున్నారని అంటున్నారు.అందుకనే గ్రామాలలో ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కల్పిచలని ఉపాధిహామీ పథకం అధికారులను కోరుతున్నామని తెలిపారు.

## రసాయణాల వినియోగాన్ని తగ్గించి పంటల దిగుబడులు పెరిగేలా చూడాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 3)

రసాయనాల వినియోగాన్ని తగ్గించి పంటల దిగుబడులు పెరిగేలా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడమే లక్ష్యంగా "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. గురువారం కొత్తపట్నం మండలం మోటుమాలలో నిర్వహించిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్తాయిలో పరిస్థితిని పరిశీలించేలా (తరువాయి 4లో...)



## ఘనంగా ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం



మాల్‌ను ప్రారంభించిన సినీనటి కీర్తి సురేష్

కీర్తి సురేష్‌ను చూసేందుకు ఎగబడ్డ కుర్ర కారు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

ఒంగోలులోని గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ది చెన్నై షాపింగ్ మాల్ గురువారం సినీనటి కీర్తి సురేష్ ప్రారంభించారు. (తరువాయి 4లో...)



## విద్యుత్ రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం

ఏపీలో పెట్టుబడి పెట్టే పారిశ్రామికవేత్తలకు వెన్నుదన్నుగా నిలుస్తాం

విద్యుత్ పెట్టుబడిదారుల సమీక్ష సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు బ్యూరో, అమరావతి, అక్టోబర్ 3)

విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం సచివాలయంలో విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రైవేటే విద్యుత్ ఉత్పత్తి సంస్థల అధిపతులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేశంలోని ప్రతిష్ఠాత్మక అన్నీ పునరుత్పాదక విద్యుత్ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏపీ జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన అన్నీ సమస్యలను కచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ (తరువాయి 4లో...)

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించవద్దు

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)**

ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డ్ ఈ నెల మూడవ తేదీ నుండి 11వ తేదీ వరకు ప్రకటించిన దసరా సెలవుల్లో కళాశాలలు నడపకుండా విద్యార్థులకు సెలవులు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలను ఆదేశించారు. గురువారం ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఆదురు శ్రీనివాసులతో కలిసి నెల్లూరు నగరంలోని శ్రీ చైతన్య, విశ్వసాయి జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో తరగతులకు హాజరవుతున్న విద్యార్థులతో పలు సమస్యల గురించి చర్చించి వివరాలు సేకరించడమే కాకుండా, కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 28వ తేదీన నెల్లూరు నగరంలోని అన్ని ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లతో జరిపిన సమావేశంలో దసరా సెలవుల్లో కళాశాలలు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాలను అమలు చేయాలని తెలియజేశామన్నారు. ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించే కళాశాలలపై బోర్డు నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల రికగ్నైషన్ ఫీజు చెల్లించేందుకు ఈ నెల 14వ తేదీ వరకు ఇంటర్ బోర్డు గడువు పొడిగించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిసిడిఓ మమత, ఐసిడిఎస్ అధికారిణి సమతతో పాటు సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

# కంది, ఇతర పంట సాగుల పై అవగాహన కల్పించడమే పొలం పిలుస్తోంది లక్ష్యం

## ఏఓ వెంకటేష్






**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, అక్టోబర్ 3)**

మండలంలోని తంగేళ్ళ, అయ్యపరాజుపాలెం రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్దిపూడి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ తెలిపారు. వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. తంగేళ్ళ, అయ్యపరాజుపాలెం గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలను గుర్తించి పంటలలో వచ్చే కుచ్చు తెగులు నివారణకు ప్రోపర్గేట్ 400 మి.లీ., ఫెనాజాక్విన్ 500 మీ.లీ, స్పైరొమేసిఫిన్ 240 మీ.లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలనీ, వేరు కుళ్ళు నివారణకు బ్లైటాక్స్ ను ఒక లీటర్ నీటిలో 3.0 గ్రా. కలిపి మొదలు బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలనీ సూచించారు మరియు రైతులకు చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు వారు కూడా సంబందించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ కార్యక్రమంలో మద్రిపూడి పశు సంవర్ధక శాఖ అధికారి కృష్ణ మోహన్, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకుడు సి యస్వంత్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 3)**

దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ జగదాంబ సమేత శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఘనంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీ మహా సరస్వతి దేవి శ్రీ శైలపుత్రి శ్రీ జగదాంబికా అమ్మవార్ల మూలవిరాట్‌లకు కుంకుమ అర్చనలు, విశేష రాతకాల అభిషేకాలు, ఆలయ ప్రధాన అర్చకులు వరుణ్ తేజ శర్మ నిర్వహణలో జరిగాయి. సాయంత్రం అమ్మవార్లకు అలంకరణ విశేష పూజలు, ఉభయ దాతలు కూర్చోబెట్టి ఘనంగా నిర్వహించారు.

# విద్యుత్ రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం



ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యుత్ రంగంలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల కోసం 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ముందుకు వెళు న్నారని, ఈ విషయం గతంలోనే గుజరాత్ వేదికగా జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ప్రకటించినట్లు గుర్తు చేశారు. దీనిలో భాగంగానే పెట్టుబడిదారులతో సమావేశం నిర్వహించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ముందడుగు పడిందని తెలిపారు. ఈ సమావేశంలో పెట్టుబడిదారులు లేవనెత్తిన జనరేషన్ బేస్డ్ ఇన్సెంటీవ్స్ (జీబీఐ), లేట్ పేమెంట్ సర్ చార్జ్ (ఎల్పీఎస్), ట్యాక్స్ పాస్ థ్రూ (టీపీటీ), క్యాపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సీయూఎఫ్) తదితర సమస్యలపై మంత్రి మాట్లాడుతూ వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు . పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ఏపీ కేరాఫ్ అడ్రెస్ గా నిలుస్తుంది మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ను త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ పాలసీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల రద్దు, న్యాయస్థానాల్లో ఉన్న వ్యాజ్యాలతో పాటు పెట్టుబడిదారులు ఎదుర్కొన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సమగ్రంగా సమీక్షించి పారిశ్రామికవేత్తలకు అనుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. గత ఐదేళ్ల తరువాత మొట్టమొదటి సారి విద్యుత్ ఉత్పత్తిదారులతో కూటమి ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడం పై పెట్టుబడిదారులు హర్షం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన భరోసా, భవిష్యత్తులో పెట్టుబడి పెట్టేందుకు మనోధైర్యాన్ని నింపిందని వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రకటించారు.

# ప్రాణాలైనా అర్పిస్తాం

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రూ. 3.50 లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేవలం రూ. 13 వందల కోట్లకు తన అనుకూల కార్పోరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నించటం దేశద్రోహ చర్య అని ధ్వజమెత్తారు. అత్యంత నాణ్యమైన ఉక్కు ఉత్పత్తితో నవరత్నాలలో ఖ్యాతికెక్కిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతి సంపదగా గుర్తించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించకుండా, ముడి సరుకు తగినంత అందకుండా ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని మీరు గారిచేందుకు కుట్రలు పన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందు తరం త్యాగధనులైన ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రజల, మరి ముఖ్యంగా విద్యావంతులైన యువజనుల శ్రేయస్సు కోరి చేసిన త్యాగఫలమైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలుపుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం నుండి తొలగించిన 4,000 మంది ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలలో తీసుకునేలా జరిగిన పోరాటం ప్రజా ఉద్యమ విజయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ప్రకాశం జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు మాట్లాడుతూ జాతి సంపదను ఇప్పటికైనా కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టె విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేసి, పూర్వవైభవాన్ని రాబట్టాలని, అందుకు రాష్ట్ర ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా పోరాడి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకోవాలని కోరారు. విప్లవ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం రాష్ట్ర ప్రజల గుండెల నుండి వచ్చినదని, దీనిని విస్మరిస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ కే మౌలాలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, హేతువాద సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె వి కృష్ణయ్య, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ అధ్యక్షులు దాసరి సుందరం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పల్లెపాటి పేరయ్య, ప్రముఖ రచయిత పిన్నిక శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె సైదా, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడూరి నాంచార్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి పి రామారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు తదితరులు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లాలోని సింగరాయకొండ, మద్దిపాడు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, చీమకుర్తి, కొండపి, కనిగిరి మండలాల నుండి అధిక సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం





కీర్తి సురేష్ మాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కీర్తి సురేష్ మాట్లాడుతూ మహిళలు మెచ్చే వస్త్రాలు ది చెన్నై షాపింగ్ మాల్ సొంతం అన్నారు. పట్టు చీరల నుండి, మోడరన్ డ్రెస్సుల వరకు మాల్ లో అత్యాధునిక డిజైనింగ్లతో అతి తక్కువ ధరలకే లభిస్తాయి అన్నారు. అంతేకాకుండా, మగవారి కోసం, చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన ఆఫర్లతో మాల్ లో దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. తనకు ఒంగోలు అంటే ప్రత్యేకమైన అభిమానం అన్నారు. ఒంగోలు గిత్తలు ప్రపంచ ప్రఖ్యాత గాంచినమన్నారు. ఈ పండుగ సీజన్లో చెన్నై షాపింగ్ మాల్ లో నూతన వస్త్రాలను కొనుగోలు చేసి పండుగను మరింత అందంగా, ఉత్సాహంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేష్ ను తిలకించేఎందుకు కుర్ర కారు ఎగబడ్డారు.

# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా ప్రారంభం అయిన శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

### బాల త్రిపుర సుందరి దేవి ఆకాంకరణతో

### భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు

### బాలికలకు నవ దుర్గ పూజలు నిర్వహించిన శిద్ధా లక్ష్మి పద్మావతి









**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 3)**

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం నుండి శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు. గురువారం ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతలచే కుంకుమ అర్చన, అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోస్త్రం, పారాయణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం, బాలికలకు నవదుర్గ పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం రెండవ రోజూ శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. దేవి శరన్నవరాత్రుల పునస్కారించుకొని శ్రీ హరిహర క్షేత్రం విద్యుత్ దీపాలతో అలంకరణతో క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అల్పాహారం, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా వెంకట పద్మజ, సువర్చల, అరుణ, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రసాయణాల వినియోగాన్ని తగ్గించి పంటల దిగుబడులు పెరిగేలా చూడాలి







అధికార యంత్రాంగం రైతుల వద్దకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. వ్యవసాయంలో సుస్థిరాభివృద్ధి సాధించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ దిశగా రైతులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందుబాటులోకి తెచ్చి వినూత్న సాగు విధానాలను చేరువ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రైతులు కేవలం వ్యవసాయంపైనే కాకుండా దాని అనుబంధ రంగాలలో కూడా అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం చూస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సేంద్రీయ వ్యవసాయానికి కొత్తపట్నాన్ని మోడల్ మండలంగా ఎంపిక చేశామన్నారు. రైతులకు అవసరమైన రుణాలు కూడా సత్వరమే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మత్స్య శాఖ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, ఎల్.డి.ఎం. డి.రమేష్ ఏ.పి.సి.ఎన్.ఎఫ్. డి.పి.ఎం. సుభాషిణి, ఆత్మ, పశుసంవర్ధక శాఖల స్థానిక అధికారులు మాట్లాడుతూ తమ శాఖల వారీగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం భూసారం పెరిగేలా స్థానికంగా జరుగుతున్న సేంద్రీయ సేద్యాన్ని, పంటలను కలెక్టర్, ఇతర అధికారులు పరిశీలించారు. సేంద్రీయ కూరగాయల వినియోగం పెరిగేలా ప్రత్యేక విక్రయ కేంద్రాలపై దృష్టి పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్‌డిఓ సుబ్బారెడ్డి, తహశీల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు ఉన్నారు.

# వాసవి మాతను దర్శించుకున్న సబ్ కలెక్టర్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 3)**

పట్టణంలోని శ్రీవాసవి కన్యకావరవేంశ్వరి అమ్మవారిని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాధ్ గురువారం రాత్రి దర్శించుకున్నారు. దసరా నవరాత్రులు ప్రారంభం కావడం తో, తొలిరోజు సబ్ కలెక్టర్ త్రివినాధ్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబ్ కలెక్టర్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు రామడుగు రమేష్, సూరె సుబ్బారావు, రాఘవేంద్ర, ప్రసాద్ తదితరులు సాధారంగా ఆహ్వానించి, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

# జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాను నియంత్రించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా, మైనింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అనధికార రవాణాను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారిచేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అనధికార రవాణాను నియంత్రించేందుకు రెవెన్యూ, పోలీస్, కమర్షియల్ ట్యాక్స్, మైన్స్ మరియు జియాలజీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అవసరమైన మేర మొబైల్ టీంలను ఏర్పాటుతో పాటు కమిటీలో చర్చించిన విధంగా రెండు చెక్ పోష్టులను ఏర్పాటుతో పాటు అవసరమైన ప్రదేశాల్లో సిసిటివిలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మైనింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణా పై ఇటీవల తరచూ పిర్యాదులు వస్తున్నాయని, గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం చీమకుర్తిలోని బూదవాడ, ఆర్‌ఎల్ పురం, చీమకుర్తి గ్రామాలలో 85 బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ క్వారీ లీజులు పనిచేస్తున్నాయని, సగటున జిల్లాకు రూ.250 కోట్ల రూపాయలు రెవెన్యు వస్తున్నదని, ఉత్పత్తి చేసే గ్రానైట్ మెటీరియల్‌లో 80% విదేశాలకు ప్రధానంగా చైనా, థైవాన్, యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేయబడుతోంది. మిగిలిన 20% గ్రానైట్ పదార్థం స్థానిక గ్రానైట్ కటింగ్ మరియు పాలిషింగ్ పరిశ్రమలలో ప్రాసెస్ చేయబడుతోందని, గత 5 సంవత్సరాల్లో జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాపై 1225 కేసులు నమోదు చేసి 206.31 కోట్ల రూపాయలు పెనాల్టీ విధించినట్లు మైనింగ్‌శాఖ డిడి రాజశేఖర్ వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి నాగేశ్వరరావు, డిటిసి సుశీల, కమర్షియల్ ట్యాక్స్, మైన్స్, జియాలజీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 3)

మాచర్ల నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో గురువారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వరకపూడిశెల ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు తగిన విధంగా ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో రహదారులు మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని నష్టపరిహారాన్ని అంచనాలు వేసి ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా చూడాలని కలెక్టర్ ను ఆయన కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ, అరవిందబాబులతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కిమ్స్‌లో విజయవంతంగా ఆపరేషన్ లేకుండా గుండె కవాటాల మార్పిడి చికిత్స







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

స్థానిక కిమ్స్ హాస్పిటల్‌లో కార్డియాలజీ విభాగంలో ట్రాన్సకా థేటర్ అయోర్టిక్ వాల్వ రీప్లేస్మెంట్ అనే నూతన చికిత్స విధానాన్ని ఉపయోగించి గుండెలోని కవాటాలను విజయవంతంగా మార్పిడి చేసినట్టు హాస్పిటల్ వైద్య బృందం పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్ ఆవరణలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కార్డియాలజీ వైద్య నిపుణులు డాక్టర్ కపిల్ కార్తికేయ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ లేకుండా మూసుకుపోయిన గుండెలోని కవాటాలను టవి చికిత్స పద్ధతి ద్వారా మార్పిడి చేసే అరుదైన ఘనతను కిమ్స్ హాస్పిటల్ సాధించిందన్నారు. దేశంలో ఈ చికిత్స చేసే అతి తక్కువ ఆస్పత్రుల జాబితాలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ చేరిందన్నారు. 75 సంవత్సరాలు వ్యక్తికి పరీక్షలు చేసి అతనికి గుండెలో అయోర్టిక్ వాల్వ్ పూర్తిగా దెబ్బతిన్నట్లు వైద్యులు గుర్తించారన్నారు. రోగికి అంతకుముందే బైపాస్ ఆపరేషన్ జరిగి, ఊపిరితిత్తుల సమస్య కూడా ఉండటం వలన ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారా కావటాన్ని మార్చటం పేషెంట్ ప్రాణానికి చాలా ప్రమాదం అని గుర్తించామన్నారు. టవి చికిత్స ద్వారా పేషెంట్ కి చిన్న సమస్య కూడా రాకుండా అత్యంత జాగ్రత్తతో ఈ చికిత్స చేయడం ద్వారా పేషెంట్ రెండో రోజునే పూర్తిగా కోరుకున్నారన్నారు. దేశంలోని మెట్రో నగరాలతో పోలిస్తే మూడో వంతు ఖర్చుతోనే ఈ ప్రక్రియ కిమ్స్ పూర్తి చేసిందన్నారు. ఈ చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినందుకు డాక్టర్ కార్తికేయ రెడ్డిని హాస్పిటల్ యాజమాన్యం, ఇతర వైద్య సిబ్బంది అభినందించారు హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి గిరినాయుడు మాట్లాడుతూ మెట్రో నగరాలతో పోటీపడుతూ ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ అత్యాధునిక వైద్య విధానాలతో అడుగు ముందుకు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా రోగి కుటుంబ సభ్యులు కిమ్స్ హాస్పిటల్ వైజాగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ శ్రీహరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాటి యూనివర్శిటీ మిత్రుడైన నేటి మంత్రి డాక్టర్ రామన్నను కలిసిన డాక్టర్ హర్షన్న

## యూనివర్శిటీ చదువుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఇద్దరు మిత్రులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

కులం ఏదైనా, మతం ఏదైనా ఆ ఇద్దరూ యూనివర్శిటీ కాలం నాటి చిరకాల మిత్రులు. నాటి యూనివర్శిటీ రోజుల్లో ఆ ఇద్దరూ కలిసి యూనివర్శిటీ ప్రతినిధులుగా ఎన్నికైన వారే.అయితే ఆంధ్రా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ డిగ్రీలను అందుకున్న ఆ ఇరువురూ నేటికీ చిరకాల మిత్రులే. ఆ ఇద్దరూ ఎవరో కాదు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు (రామన్న), ఆయన యూనివర్శిటీ చదువుల కాలం నాటి మిత్రులు డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ (హర్షన్న). ఏ దేశమేగినా ఎందు కాలిడినా... ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా పొగడరా ఈ తల్లి భూమి భారతిని, లేదురా ఇటువంటి మైత్రి ఈ భూమి యందు అన్నట్లుగా ఈ ఆంధ్రా యూనివర్శిటీ మిత్రులు మరలా కలుసుకొని తమ కాలేజి కాలం నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఉన్న తన చిరకాల మిత్రుడు డాక్టర్ నిమ్మల రామానాయుడును ఆయన యూనివర్శిటీ కాలం నాటి మిత్రుడు, నేడు ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తగా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అమరావతిలోని మంత్రి ఛాంబర్‌లో గురువారం కలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ప్రాంతానికి చెందిన డాక్టర్ నిమ్మల. రామా నాయుడు విశాఖపట్నం లోని ఆంధ్రా యూనివర్శిటీలోని శ్రీకృష్ణ దేవరాయల హాస్టల్ లో ఉంటూ ఎం ఫార్మసీ చదివిన అనంతరం అదే హాస్టల్‌లో ఉంటూ పిహెచ్‌డి చేసారు. ఆయన యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లో ఆంధ్రా యూనివర్శిటీ లోని శాతవాహన హాస్టల్ నందు ఉంటూ పీజీ సోషల్ వర్క్ చదువుతున్న గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతానికి చెందిన మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తో స్నేహం ఏర్పడింది. హర్ష ప్రీతం దేవ్ కుమార్ కూడా అదే హాస్టల్ లో ఉంటూ పిహెచ్.డి పూర్తి చేసారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ వారిద్దరూ సందర్భం వచ్చినప్పుడల్లా యూనివర్సిటీ కళాశాల కాలం నాటి జ్ఞాపకాలు అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించు కోవడం జరుగు తోంది.ఆనాటి రోజుల్లో ఈ " ఇద్దరు మిత్రులు" యూనివర్శిటీ కాలం నాటి ఎన్నికల్లో తాము సూచించిన ప్యానల్ లోని వ్యక్తులను గెలిపించుకునే వారు. ఆంధ్రా యూనివర్శిటీ విద్యార్థులు, అధ్యాపకుల పరంగా చాలా యూనివర్సిటీ అయినా కూడా వీరి రాజకీయ ఎత్తుగడల ముందు ప్రత్యర్థుల ప్యానల్ లోని పోటీ దారులకు ఓటమి తప్పేది కాదు. అటువంటి రాజకీయ వ్యూహాలను అమలు చేయడంలో చిన్న తనం నుంచే అనగా కళాశాల రోజుల నుంచే మంచి ధృడ సంకల్పం కలిగిన డాక్టర్ రామా నాయుడు పాలకొల్లు నుంచి పోటీ చేసిన ప్రతిసారి గెలుస్తూనే ఉన్నారు.ఈ నేపథ్యంలో తన చిరకాల మిత్రుడు డాక్టర్ నిమ్మల రామా నాయుడుకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి పదవిని కేటాయించారు. డాక్టర్ హర్ష గురువారం తన కాలేజీ కాలం నాటి మిత్రుడైన డాక్టర్ రామన్నను కలుసు కొని, బొకెను ఇచ్చి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తన మిత్రుడు డాక్టర్ నిమ్మల రామా నాయుడు భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థాయిలో మంచి పదవులను పొందాలని తాను భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ గురువారం విలేఖరులకు తెలిపారు.

# కంభం చెరువుకు జలకళ

(షణ్ముఖ వెలుగు కంభం, అక్టోబర్ 3)




ఆసియా ఖండంలో రెండవ అతిపెద్ద చెరువు అయిన కంభం చెరువుకి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గుండ్లకమ్మ, సగిలేరు వాగుల ప్రవాహంతో కంభం చెరువుకి డెబ్బై శాతం మేర నీరు వచ్చి చేరింది. ఒక్కసారి చెరువు నిండితే మూడు సంవత్సరాలవరకు నీరు నిల్వవుండేది కాని లీకుల వలన చెరువు లోని నీరు వృధాగా పోతున్నా పట్టీ పట్టనట్లు నామమాత్రంగా పనులు చేసి వదిలేసిన సందర్భాలు అధికం. ఎప్పుడూ పర్యాటకులు సందర్శించుకుంటూ ఉండే ఎంతో సుందరమయిన కంభం చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాము అని అధికారులు వచ్చినప్పుడల్లా చెబుతూ ఉంటారు కాని అమలు చేయడంలో విఫలం అవుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# కిట్స్‌లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 3)

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కిట్స్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ వారిచే బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. అలానే 200 మంది విద్యార్థినీ విద్యార్థులు బ్లడ్ డొనేట్ చేసినట్టు తెలిపారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో డాక్టర్ సాయి కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ అమృతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్‌వీఎస్‌ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




# రైల్వే సమస్యల సమావేశంలో పాల్గొననున్న ఎంపి మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

శుక్రవారం విజయవాడలోని సత్యనారాయణపురంలో బిఆర్‌టిఎస్ రోడ్డులోని రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగే దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పార్లమెంటు సభ్యులతో రైల్వే సమస్యలపై జనరల్ మేనేజర్ నిర్వహించు సమావేశంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొంటున్నారని ఎంపి కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు పరిధిలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కరవది, ఒంగోలు అగ్రహారం గేటు, సూరరెడ్డిపాలెం, టంగుటూరు, పాకల గేటు, సింగరాయకొండ, గిద్దలూరు, రాచర్ల గేటు వద్ద రైల్ ఓవర్, అండర్ బ్రిడ్జీల నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయడం గురించి ప్రశ్నిస్తారని వారు తెలిపారు.

# షర్మిల రాకతో ఊపందుకున్న కాంగ్రెస్

## జిల్లా పీసీసీ ఇన్‌ఛార్జి గౌతు సత్యేంద్రబాబు, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**
షర్మిల రాకతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకోనుందని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గౌతు సత్యేంద్రబాబు, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి షర్మిలరెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి నాయకుడు సైనికుడిలా పనిచేయబోతున్నారు అని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ త్వరలోనే రాహుల్ గాంధీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని. దేశాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపించాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గానీ కేవలం అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని అన్నారు. కానీ దేశానికి స్వాతంత్రం తీసుకురావడం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజల క్షేమాన్ని దేశాభివృద్ధిని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా గాలికి వదిలేసిందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులను విధులలో నుంచి తొలగించిన అంశంలో అధికార పార్టీ తెలుగుదేశం గాని, ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్ సీపీ గాని స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డి ముందడుగు వేసి అల్టిమేటం జారీ చేసి 48 గంటల సమయం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. 24 గంటల సమయం కూడా అవ్వకముందే ప్రభుత్వం దిగివచ్చి స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకున్నది. ఇది కాంగ్రెస్ పార్టీ విజయం. ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పోరాటం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్ష పార్టీగా ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. కొద్ది రోజుల క్రితమే పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి, జిల్లా అధ్యక్షులను నగర అధ్యక్షులను అలాగే రాష్ట్ర జనరల్ సెక్రటరీలను నియమించడం జరిగిందన్నారు. అదే రీతిగా త్వరలోనే నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు డిసిసి ఆధ్వర్యంలో వేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులను గమనిస్తున్న నాయకులు ఒక ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. అధికారంలో ఉన్న తెలుగుదేశంపార్టీని కానీ, జనసేన పార్టీని గానీ, ప్రతిపక్ష హోదాలో విఫలమైనటువంటి వైఎస్ఆర్ పార్టీని గానీ ప్రజలు ఇష్టపడటం లేదని అన్నారు. బీజేపీ అంటే బాబు, జగన్ పవన్ అని క్లియర్‌గా అర్థం అవుతుందన్నారు. వైఎస్ఆర్ పార్టీ నుండి ఎంతో మంది సీనియర్ నాయకులు వీడిపోతున్నారు. జగన్ సొంత బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి సైతం పార్టీని వీడి పోయారు. వైసిపి మునిగిపోయే పడవ. ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆసక్తిగా ఉన్నారని రాష్ట్రస్థాయిలో చాలామంది నాయకులు పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి తోను, అలాగే జిల్లాలోని నాయకులు చాలా మంది డిసిసి అధ్యక్షులు షేక్ సైదాతో పార్టీలో చేరేందుకు తమ అభీష్టాన్ని తెలియజేస్తున్నారని అన్నారు. త్వరలోనే రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం కలగబోతుందని కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుని పూర్వ వైభవంలోకి రాబోతుందన్నారు. రానున్న మూడు రోజులలో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, పార్టీ జిల్లా ఇన్చార్జ్ గౌతు సత్యేంద్ర బాబు ప్రకాశం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటించనున్నారు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ షర్మిలా రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది అని పూర్తి నమ్మకం ఉంది అన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా ప్రకాశం జిల్లా అని, జిల్లాలో ఎన్నో ప్రధాన సమస్యలు ఉన్నాయని, వెలుగొండ ప్రాజెక్టు, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, ఒంగోలు పాల డైరీ, గుండ్లకమ్మ బ్రిడ్జి లాంటి సమస్యలు ఉన్నాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో కానీ, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో కానీ ఈ సమస్యల పరిష్కారానికి ఏటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు.

ఈ సమస్యల గురించి పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి దృష్టికి తీసుకెళ్ళి, వీటి పరిష్కారానికి జిల్లా పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున్, ఉంగరాల శ్రీను, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రిహానాబాను, యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి రవి, కైపు వెంకటకృష్ణారెడ్డి, గిద్యోను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు సతీష్, చిరంజీవి, గుత్తి రాజు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానం

## రెడ్‌క్రాస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)**
రక్తదానం చేయడం ద్వారా ప్రాణదానం చేసినట్లేనని రెడ్‌క్రాస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా గురువారం నెల్లూరు రెడ్‌క్రాస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు మూమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును పూర్తిస్థాయి వసతులతో తీర్చిదిద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో మరిన్ని అధునాతన పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చి జిల్లాలో మేటి బ్లడ్ బ్యాంకుగా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇప్పటికే రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్లో పూర్తిస్థాయిలో వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో పిల్లలకు ఉచిత విద్యతోపాటు ఉచిత భోజన, రవాణా వసతి కల్పిస్తున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల సేమియా డే కేర్ క్లీనిక్‌లో 100 మంది పిల్లలకు రెగ్యులర్ గా రక్తాన్ని అందిస్తున్నామని తెలిపారు. తలసేమియా చిన్నారులు సుమారు 12 మందికి ఒకోక్కరికి 40 లక్షల రూపాయలు ఖర్చయ్యే బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స విజయవంతంగా నిర్వహించి వారిని తలసేమియా వ్యాధి నుంచి విముక్తులను చేసి వారు సాధారణ జీవితం గడిపేలా రెడ్‌క్రాస్ కృషి చేసిందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే రెండో సబర్మతి ఆశ్రమంగా పిలవబడే పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీజీ ఆశ్రమంలో పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాద వాతావరణం ఉండేలా రూపుదిద్దామన్నారు. అలాగే రెడ్ క్రాస్ లో 20 పడకల నూతన తల సేమియా క్లినిక్ నిర్మాణం, ఏ ఆర్ వీ క్లినిక్, ఇలా ఎక్కడా లేని విధంగా జిల్లా రెడ్ క్రాస్ లో దాతల సహకారంతో 14 ప్రాజెక్టులు నిర్వహిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన రెడ్‌క్రాస్‌గా జిల్లా రెడ్ క్రాస్ తీర్చిదిద్దామన్నారు. అనంతరం అత్యధిక సార్లు రక్తం దానం చేసిన రక్త దాతలకు రెడ్ క్రాస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తో పాటు పలువురు రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మెమెంటోలు అందజేసి సత్కరించారు.

# దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పొన్నూరు వేంకట శ్రీనివాసులు చే ఆధ్యాత్మిక ప్రవచనాలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**
దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్వర్ణకంకణ గ్రహీత, సుమధుర సాహితీభూషణ, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే పలు దేవస్థానాల వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి తెలిపారు. 4వ తేది కేశవస్వామిపేటలోని లలితాశ్రమంలో "దేవీ వైభవం", 6వ తేది మంగమూరురోడ్డులోని అచలానంద ఆశ్రమంలో "మహాలక్ష్మి వైభవం", 7వ తేది సంతపేట సాయిబాబా మందిరంలో "నవదుర్గ వైభవం" అనే అంశాల పై, కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో మంత్రిప్రగఢ ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో మంత్రిప్రగఢ నరసింహారావు స్మృత్యర్థం 7వ తేది "దేవీఅశ్వధాటి", 8వ తేది "మహిషసురమర్ధని స్తోత్రమహిమ, 9వ తేది "మూలానక్షత్రం విశిష్టత" నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 10వ తేది శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, శ్రీగిరిలో "తిరుమల బ్రహ్మోత్సవవైభవం" 12వ తేది శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీశైలంలో "దేవీ శరన్నవరాత్రుల వైభవం", 13వ తేది శ్రీరమణ ఆధ్యాత్మిక కేంద్రం, ఒంగోలులో "కంచి పీఠాధిపతి నడిచేదైవం శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర మహాసరస్వతీ స్వామి" పై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా అంశాలలోని ఆధ్యాత్మిక, సాహిత్య సౌరభాలను ఆస్వాదించాల్సిందిగా కోరారు.

# మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 3)**
పట్టణంలో పూల దుకాణంలో పనిచేసే షేక్ రఫీ (కమీడీ) అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, చనిపోయిన రఫీ కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వపరంగా మృతుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పార్టీ నాయకులు అన్వర్ భాష, రసుల్, నాగూర్ భాష, మొహిద్దిన్ ఖాజా, మస్తాన్, సైపుల్ల, హుస్సేన్ ఉన్నారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 3)**
మండలంలోని బొందలపాడులో గురువారం రైతు కరెంట్ షాక్తో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. మారంరెడ్డి సుబ్బారెడ్డి (46) అనే రైతు తన పత్తి పొలంలోని సోలార్ తీగపై 20 కే వి విద్యుత్ తీగ తెగిపడింది. ఈ విషయాన్ని గమనించని రైతు సోలార్ తీగ పట్టుకున్నాడు. దీంతో ఆ తీగకు విద్యుత్ సరఫరా అయి అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.



# మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుమారునికి కారుణ్య నియామక పత్రం అందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**
గుడ్లూరు పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ 08.06.2023న అనారోగ్యంతో మరణించిన యం నారాయణరావు కుమారుడు అనిల్ కుమార్ కి కారుణ్య నియామకం క్రింద జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీలో టైపిస్ట్ గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరణించిన హెడ్ కానిస్టేబుల్ యొక్క కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ గా సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని, పోలీసు శాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనిల్ కుమార్ తో మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకొని అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏఓ సులోచన, డిపిఓ ఏ సూపరింటెండెంట్ శైలజ పాల్గొన్నారు.

# కుందురు చెంచమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 3)**
మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కె.పి కొండారెడ్డి మాతృమూర్తి చెంచమ్మ (98) గురువారం తెల్లవారుజామున అకాలమరణం పొందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు చెంచమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెపి కొండారెడ్డి, కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 3)**
దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షత పదవీ బాధ్యతల ప్రమాణస్వీకార కార్యక్రమం ఒంగోలులో నూతన వైసీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నారని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, మండల, గ్రామ స్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి తల్లికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఆదిములపు సురేష్







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 3)**
మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి మాతృమూర్తి కుందూరు చెంచమ్మ (98) పార్థివదేహానికి మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ నివాళులర్పించారు. గురువారం తెల్లవారుజామున ఆమె మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మార్కాపురం మండలం కొండేపల్లి వెళ్లి చెంచమ్మ మృతదేహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజకీయ గురువైన మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డితో కొద్దిసేపు మాట్లాడారు.

## కరేడు పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 3)

మండల పరిధిలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఒకేషనల్ ఇంటర్న్ షిప్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. గురువారం స్కూల్స్‌లో నిర్వహిస్తున్న ఒకేషనల్ కోర్సుల్లో పని అనుభవంలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు రిటైల్ విభాగంలో ట్రైనర్ తడవర్తి ధనలక్ష్మి సింగరాయకొండలోని స్మార్ట్ రిటైల్ స్టోర్‌ను విద్యార్థులను సందర్శింపజేసి రిటైల్ రంగానికి సంబంధించిన అంశాలపై, హెల్త్ కేర్ విభాగంలో ట్రైనర్ కుంచాల శైలజ కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శింపజేసి రక్త పరీక్ష, ఓపి విధానము, వైద్య సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్లు ఉపాధ్యాయులు కే కృష్ణ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు ఇంటర్ షిప్ నిర్వహించటం పట్ల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న హోంగార్డు ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

పోలీసులంటే ఫైన్ లు వేయడం, ట్రాఫిక్‌ను క్లియర్ చేయడమే కాదు మానవత్వం, సేవా గుణంతో సహాయ సహకారాలు కూడా అందిస్తారని ట్రాఫిక్ హోంగార్డు ఆంజనేయులు నిరూపించారు. గురువారం ఒంగోలు నగరంలో ట్రంకు రోడ్డు వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ ఆంజనేయులు తన ఎదురుగా వృద్ధుడు రోడ్డు దాటడానికి ఇబ్బంది పడడంతో ట్రై సైకిల్‌ను వెనక నుండి నెట్టి రోడ్డు దాటించారు. అది చూసిన అక్కడి ప్రజలు ట్రాఫిక్ హోంగార్డుని అభినందించారు.

## మండలంలో ఉపాధి హామీ గ్రామ సభలు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 3)

మండలంలోని గ్రామాలలో గ్రామ సభలు సచివాలయాలలో పరిధిలో జరిగాయి. ఎంపీడీవో ఎం రంగ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరంలో నిర్వహించే ఉపాధి హామీ పనులను గుర్తించారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణిని కలిసిన కొండ్రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)

జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గురువారం నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు సమీపంలోని జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆయన నివాసంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎంబేటి ఏసునాయుడు, పేర్నాటి కోటిశ్వరరెడ్డి తదితరులతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితుల పై, పార్టీ పరిస్థితులపై నాయకులు సంయుక్తంగా చర్చించారు.



# డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ పరిశీలకుల బృందం పర్యటన

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 3)

మండల కేంద్రలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని టీడీపీ కార్యకర్త మునగాల వెంకయ్య గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మంగళగిరి లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి కళాశాల విద్య కమిషనర్ వరదయ్యపాలెం లో డిగ్రీ కళాశాలకు కావలసిన సౌకర్యాలపై తగు నివేదికను ప్రభుత్వంకు అందజేయాలని కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జెడి) డాక్టర్ పి బాబు కు ఆదేశాలిచ్చారు. ఆ ఆదేశాల ప్రకారం గురువారం నాడు డాక్టర్ పి బాబు శ్రీ కాళహస్తి ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ నరసింహవర్మ తో ముగ్గురి బృందం పరిశీలనకు పర్యటించారు. వీరికి వరదయ్యపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి సాధర స్వాగతం పలికి తమ కళాశాల ఆవరణలో మౌలిక సదుపాయాల గురించి తెలియజేశారు.అర్జీ దారు వెంకయ్య,టీడీపీ,జనసేన,బీజేపీ నేతల సమక్షంలో సౌకర్యాలు,ప్రదేశం యొక్క పరిస్థితి,మండలం లోని జనాభాలో 18-23 మధ్య వయస్సు గల జనాభా, వరదయ్యపాలెంలోని ప్రైవేట్ కళాశాల



స్థితి గతులు,ఈ ప్రాంతానికి డిగ్రీ కళాశాల ముఖ్య అవసరం తదితర విషయాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరసరాజు, జనసేన తడ శ్రీను, జానకి రామయ్య, బీజేపీ గుత్తి త్యాగరాజు, ఢిల్లీ ప్రకాష్, పార్లమెంట్ టీడీపీ యూత్ అధికార ప్రతినిధి నూతలపాటి హరిప్రసాద్, మీడియా ప్రతినిధులు ఉమా మహేష్, శ్రీకాంత్,ప్రశాంత్, ఇళయరాజా, స్థానికుడు సుబ్రహ్మణ్యం యాదవ్ లు డిగ్రీ కళాశాల ఈ ప్రాంతానికి అవసరం పట్ల రెండు పేజీలతో కూడిన సమగ్ర సమాచారం ప్రత్యేక బృందంకు అందజేశారు. ఇదే విషయంపై ఇందిరానగర్ గ్రామసభలో గుత్తి త్యాగరాజు, హరి ప్రసాద్ లు పంచాయతీకి ప్రతిపాదించారు. డిగ్రీ కళాశాలను తగు సిబ్బందితో త్వరలో ఏర్పాటు చేసే దిశగా మంత్రి లోకేష్‌కు, కళాశాల విద్యా కమిషనర్ దృష్టికి కూడా తీసుకెలతామని కూటమి నేతలు అన్నారు. డిగ్రీ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పని లేకుండా వరదయ్యపాలెంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటుకు గట్టి కృషి చేసి, సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తూ అర్జీదారు వెంకయ్యను అభినందించారు. అంతర్జాతీయ పారిశ్రామిక వాడ వరదయ్యపాలెంకు అతి సమీపంలో ఉండడంతో డిగ్రీ చదివిన వారికి మెరుగైన ఉద్యోగం పొందే అవకాశం ఉందన్నారు. యువత మండల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కూటమి నేతలు పిలుపునిచ్చారు.

## డివిజన్లలో పర్యటించిన కమిషనర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

నగరంలో గల 17వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ సచివాలయ పరిధిలో, 50వ డివిజన్ పరిధిలో గల నెహ్రు నగర్ సచివాలయ పరిధిలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు గురువారం పర్యటించారు. మొదటగా కమీషనర్ రాంనగర్ 11వ లైన్ లోని కాలనీ వాసులు తమ ప్రాంతంలో మురుగు నీరు కాలువలో వెళ్లకుండా రోడ్ మీదకి రావటం వలన తాము అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమీషనర్ వెంటనే కాలనీలో పర్యటించి, జెసిబి సహాయంతో అక్కడ కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు, కాలువ పూడికతీత పనులను తీసివేసే పనులను చేసే విధంగా ఆదేశాలు ఇచ్చి ఆయా పనులను అక్కడే ఉండి పర్యవేక్షించారు. అలానే 11వ లైన్ మొదటిలో రోడ్ కి ఒక వైపు ఉన్న పనికిరాని, రిపేర్‌కు వచ్చిన కార్లను వెంటనే తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలి అని సానిటరీ ఇన్స్పెక్టర్‌కి ఆదేశాలు ఇచ్చారు. మధ్యాహ్నం లోపల ఆ కార్లను తీసివేసి అక్కడ ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే సాయంత్రంలోపల తీసివేయాలి అని సానిటరీ సూపర్‌వైజర్, ఇన్స్పెక్టర్‌కి తెలిపారు. తరువాత కమీషనర్ 50వ డివిజన్ లోని గుంటూరు రోడ్‌లో గల గ్రీన్ బెల్ట్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ గోల్డెన్ వెన్యూ ఫంక్షన్ హాల్, ఇతర షాపుల వారు గ్రీన్ బెల్ట్, దాని పక్కన ఉన్న సర్వీస్ రోడ్లను ఆక్రమించినట్లు గమనించి ఆయా ఆక్రమణలను వెంటనే తొలగించాల్సిందిగా యజమానులను హెచ్చరించి టౌన్ ప్లానింగ్ వారికి వాటిని వెంటనే తీసివేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. పర్యటనలో కమీషనర్‌తో పాటు 17వ డివిజన్, 50వ డివిజన్ కార్పొరేటర్లు, ఆయా డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నగరపాలక సంస్థ సానిటరీ విభాగం సూపర్‌వైజర్, ఇన్స్పెక్టర్లు, నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక సూపెర్వైజర్, సిబ్బంది, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజులు జరిగే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

### మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)

మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 5,6,7 శని, ఆది, సోమవారాలలో మూడు రోజుల పాటు నెల్లూరు నగరంలోని స్థానిక విఆర్‌సి మైదానంలో నిర్వహించనున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను సింహపురి ఆహార ప్రియులు సందర్శించి ఆదరించాలని మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహపురి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా తలంచి సముద్ర ఉత్పత్తులైన చేపలు, రొయ్యలు, ఎండ్రకాయల ఆహార ఉత్పత్తులను వినియోగించుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందేందుకు వీలుగా ఈ ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ప్రస్తుత సమాజంలో కలుషిత రసాయన చికెన్, మటన్ తదితర వంటకాలను ఆహార ప్రియులు ఇష్టపడి ఎంతగానో ఆరగిస్తున్నందున ఎన్నో అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు రసాయనాల కలుస్తమైన చికెన్ మటన్ లకు బదులుగా సముద్ర ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెల్లూరు నగరంలోని స్థానిక విఆర్సి గ్రౌండ్స్ లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి సముద్ర ఆహార ఉత్పత్తులను రుచి చూసి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ రాష్ట్రస్థాయి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ విజయవంతం చేయాలని ఈ సమావేశంలో మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొండూరు లక్ష్మణరావు, నెల్లూరు జిల్లా కార్యదర్శి మేకల వెంకయ్య, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు ఆవుల యానాదయ్య, సమితి కార్యకర్త బెల్లంకొండ గిరీష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి నిలయుని శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు కలశ స్థాపన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

మరో దివ్య తిరుమలగా పేరొందిన ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం సాయంత్రం కలశ స్థాపనతో శాస్త్రోక్తంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి, వేద పండితులు , ఆలయ అర్చకులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఆలయ అర్చకులను శ్రీగిరి ఆలయ నిర్వాహకులు నూత్న వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు



మాట్లాడుతూ శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి రోజూ శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 10వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు శ్రీవారికి తులసి దళాలతో సహస్రనామార్చన, సాయంత్రం 7 గంటలకు హనుమంత వాహన సేవ, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులుచే ఆధ్యాత్మిక ప్రసంగం జరుగుతాయని పేర్కొన్నారు. 11వ తేదీ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు శ్రీవారికి శుక్రవార అభిషేకం, సహస్రనామార్చన, సాయంత్రం ఏడు గంటలకు శ్రీవారికి ఊంజల సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంగీత విభావరి జరుగుతాయని వివరించారు. 12వ తేదీ శనివారం ఉదయం శ్రీవారికి తోమాల సేవ , సహస్రనామార్చన, సాయంత్రం ఆరు గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం, అద్దంకికి చెందిన స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని వెల్లడించారు. భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

## రమణమ్మకు నిత్యవసర వస్తువులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అడుగు జాడల్లో నడుస్తూ ఆపదలో ఉన్న కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు 24వ డివిజన్ తెలుగుదేశం, జనసేన కూటమి సభ్యులు నడుం బిగించారు. నగరంలోని 24వ డివిజన్‌లో నివసిస్తున్న కుంచాల రమణమ్మ తన రెండు కళ్ళు కోల్పోయింది. భర్తకు వచ్చే సంపాదన కూడా అంత అంత మాత్రమే. ఇద్దరూ ఆడబిడ్డలను పెట్టుకుని తీవ్ర ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని గడుపుతూ వస్తున్నారు. ఆమె కష్టం చూసి చలించిపోయిన కూటమి సభ్యులు ఆమెకు ఏదో ఒక విధంగా సాయం అందించాలనే ఆలోచనతో 24వ డివిజన్ అధ్యక్షులు గుంటూరు రాంబాబు ఆధ్వర్యంలో వడ్డిపాలెంలో నివసిస్తున్న కుంచాల రమణమ్మకి జనసేన కార్యకర్త పోకల హేమంత్ సహాయంతో ఆ కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈనాదుల విజయ భాస్కరరావు, పోకల హేమంత్, పోకల నారాయణ, బాల కిషోర్, సాయి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ వారాహి సభ వీక్షించేందుకు ఎల్ఈడీల ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా గురువారం తిరుపతిలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి సభను ఒంగోలు నగరంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్‌ల ఆధ్వర్యంలో లాయర్ పేట సాయి బాబా గుడి, సంతపేట నాటు బాబురావు పార్క్ వద్ద, గంటపాలెం పార్వతమ్మ గుడి వద్ద, రవి ప్రియ మాల్ వద్ద ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కంది రవిశంకర్ మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు తాను, జిల్లా అధ్యక్షులు రియాజ్ కలిసి స్క్రీన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం భక్తుల మనోభావాలకు పెద్దపీట వేస్తుందన్నారు. అలానే గత ప్రభుత్వంలో టీటీడీ లో జరిగిన అక్రమాల మీద విచారం బాధ్యుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, తన్నీరు ఉష, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనిత, 14వ డివిజన్ అధ్యక్షులు మోహన్, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, జనసేన నాయకులు వాసు కాసాని, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, కోట మనోహర్, సాయి కృష్ణ, నరేష్, చెన్ను, వీర మహిళ వై అనూష, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ అజీజ్‌ను కలిసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని వారి నివాసంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు.

# దాసల్లపల్లి గ్రామసభలో పాల్గొన్న గ్రామ టీడీపీ అధ్యక్షులు గట్ల కృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 3)

గ్రామ సభలో ఉపాధి పనులను 2025 -26 సంవత్సరంలో నిర్వహించే పనులను గుర్తించారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమ్మ, కుందురు తిరుపతిరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గూడూరి చిన్నయ్య, రవణయ్య, గ్రామ తెలుగుదేశం నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు**





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 3)

పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం ఒకవైపు పోరాటం చేస్తూనే మరోవైపు సామాజిక దృక్పథంతో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ అన్ని వర్గాల ప్రశంసలు పొందుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే సహకారంతో శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నయం ఏమాత్రం లేని ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు ప్రజలను వెంటాడుతుంటాయని ఆంద్ర వ్యక్తం చేశారు. కొద్దిపాటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వైద్యశాలకు వెళ్లి చూయించుకోలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతుంటారని అలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని మా యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిబిరాన్ని ఎక్కువ సంఖ్యలో ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే వేసవి కాలంలో మంచినీటి చలివేంద్రాలు, పోటీ పరీక్షలకు హాజరయ్యే టు యువకులకు కోచింగ్ సెంటర్లు, రక్తదాన శిబిరాలు ఇలా అనేక సేవా కార్యక్రమాలను మా యూనియన్ నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బందిని రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యూనియన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ సురేష్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలకు రాష్ట్రంలోని అన్ని వర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ రాయలసీమలోని అన్ని ప్రాంతాలలో మా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. మార్కాపురంలో జరిగిన వైద్య శిబిరానికి రోగులనుండి మంచి స్పందన లభించిందని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో 100 మందికి పైగా ఔట్ పేషెంట్లు రాగా అందులో 60 మందికి కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించడం జరిగిందని అన్నారు. వీరందరిని తమ వాహనాలలో నంద్యాలకు తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి స్వగ్రామాలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి డి కనకయ్య ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ సురేష్ కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె బాజీవలి, కార్యదర్శి బి శంకర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డి మోహన్‌రెడ్డి, వార్త బ్రాంచ్ మేనేజర్ ఎం అల్లూరిరెడ్డి, జిల్లా యూనియన్ కోశాధికారి డి బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె అన్ను, సుబ్రమణ్యం, శేఖర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు భారీ విరాళాలు అందించిన టీడీపీ నేతలు







(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 3)

విజయవాడ వరద బాధితుల సహాయార్థం పెద్దారవీడు మండల టీడీపీ నాయకులు భారీ విరాళాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి గురువారం అందజేశారు. విరాళాలు అందించిన వారిలో (దేవరాజుగట్టు పంచాయతీ) మెట్టు శ్రీనివాస్‌రెడ్డి 50,000, వెంకటేశ్వర్‌రెడ్డి 20,000, చదలవడా లక్ష్మిరెడ్డి 10,000, నాగేశ్వరరావు 5,000, సయ్యద్ అబ్దుల్లా 5,000, (పెద్దారవీడు పంచాయతీ) గొట్టం శ్రీనివాస్‌రెడ్డి 50,000, (వైడిపాడు పంచాయతీ) పాపిరెడ్డి 5,000,

మల్లారెడ్డి 5,000, ఈశ్వర్‌రెడ్డి 5,000, సత్యనారాయణరెడ్డి 5,000, కోనంగి పాలంకయ్య 5,000, దానేలు 5,000, కొర్రపోలు మరియాబాబు 5,000, చిమ్మట వెంకటేశ్వర్లు 3,000, నంబూరు ఆది నాసరయ్య 2,000, అంబటి చెన్నారెడ్డి 2,000, వెంకటేశ్వరరెడ్డి 3,000, బద్వీడు (పెగళ్లపాడు) మూడమంచు కొండగురవయ్య 10,000, కంచర్ల తిరిపాలు 10,000, (ఎస్ కొత్తపల్లి పంచాయతీ) చిన్న వెంకటరెడ్డి 10,000, చంద్రశేఖర్‌రెడ్డి 10,000, (మద్దలకట్ట పంచాయతీ) భాస్కర్‌రెడ్డి 10,000, గాలి వెంకటేశ్వర్‌రెడ్డి 10,000, (గుండంచర్ల పంచాయతీ) ఇండ్ల రామకృష్ణారెడ్డి 25,000, సుబ్బరామిరెడ్డి 25,000, చంద్రశేఖర్ రెడ్డి 5,000, తిరుపతిరెడ్డి 5,000, ( బి చర్లపల్లి పంచాయతీ) ఆకుమాళ్ళ శ్రీనివాసులురెడ్డి 20,000, (కలనుతుల పంచాయితీ ) జంగిలి రాములు 20,000, నమిలయ్య 20,000, రంగారెడ్డి 10,000, బాల చెన్నారెడ్డి 10,000, (సానికవరం పంచాయతీ) యోగిరెడ్డి 5,000, వెంకటరమణ (బుజ్జి) 5,000, సుబ్బారావు 5,000, గుంటకు రమణారెడ్డి 5,000, నాగిరెడ్డి 5,000, రమేష్ 5,000, ప్రసాద్ 5,000, రమణయ్య 2,000, (ఓబులక్కపల్లి) మల్లారెడ్డి 10,000, కొండారెడ్డి 10,000, (చట్లమెట్ల పంచాయతీ) సత్యనారాయణరెడ్డి 10,000, వెంకటేశ్వర్‌రెడ్డి 10,000, (రామాయపాలెం పంచాయతీ) ఆదినారాయణరెడ్డి 5,000, లక్ష్మి నారాయణరెడ్డి 5,000, వెంకటరెడ్డి 5,000, రమణ 5,000, వెంకీరెడ్డి 5,000, కొమ్ము గురవయ్య 5,000, కొమ్ముల చిన్నన్న 5,000, (తంగిరాలపల్లె పంచాయతీ) పిన్నిక వెంకటసుబ్బయ్య 10,000, నక్కా శ్రీను 10,000, లింగాల అబ్రహం 10,000, తోకల ఎల్లయ్య 10,000, తంగిరాల రామిరెడ్డి 5,000, కంభంపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు రూ.25,000 లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట నాగేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, జేడ్డ రవి, సర్పంచ్ ఆకుమల శ్రీనివాసరెడ్డి, పిల్ల రామకృష్ణారెడ్డి, నాయకులు కొండ గురువయ్య, పాలంకయ్య, తెలిపారు, ఎంపిటిసి వెంకటేశ్వర్ రెడ్డి, ఐటీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క శీను, తంగడపల్లి నాయకులు ఎల్లయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇసుక సరఫరా

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)

జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడా ఇసుకను సిద్ధంగా వుందని, ఆన్లైన్ పోర్టల్ ద్వారా బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇసుకను సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బుకింగ్స్ పెరిగే కొద్దీ ఇసుక నిల్వలు కూడా పెంచేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. త్వరలోనే ఓపెన్ రీచ్ లు కూడా అందుబాటులోకి వస్తాయని, తద్వారా మరింత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానంలో టెక్నికల్ గా ఇబ్బందులు లేకుండా వెంటనే పరిష్కరించేలా చూడాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఇసుకను ప్రజలకు సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, మైనింగ్ డిడి చంద్రశేఖర్, సెంట్రల్ డివిజన్ ఈఈ నాగరాజు, ఆర్టీవో చందన, ఆర్డీవో మలోల, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 3)

జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు. గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్, 2025 లో భాగంగా ఈనెల 29న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురిస్తారని తెలిపారు. వాటిపై నవంబర్ 28 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని, డిసెంబర్ 24 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, 2025 సంవత్సరం జనవరి 6 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారని వివరించారు. కావున జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగాను, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీలో తమ వంతు సహకారం అందించాల్సిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, టిడిపి నుండి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నుండి వై మురళీధర్‌రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి బాల సుధాకర్, బిజెపి నుండి బి శ్రీనివాస్, బీఎస్పీ నుండి బి శ్రీరామ్ పాల్గొన్నారు.

# సృజనాత్మకత ఎవరి సొత్తు కాదు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 3)

స్థానిక ఆల్ఫాస్కూల్‌లో అమ్మవారి ఆకారాన్ని కల్లం సులోచన చిత్రీకరించింది. తొమ్మిదో తరగతి చదువుతున్న సులోచన చదువుతో పాటు చిత్రలేఖనంలో నేర్పరి. అమ్మవారి చిత్రాన్ని కేవలం పసుపు, కుంకుమ, బొగ్గును వాడి రెండు గంటల్లో చిత్రీకరించింది. పాఠశాల డీన్ రితీష్ టీ నాయర్ సులోచనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఏడుకొండలు, నజీర్, శశికళ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు, పాల్గొన్నారు.

# కంది పంటను పరిశీలిస్తున్న ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 3)

మండలంలోని గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు గారు నిర్వహించడం జరిగింది. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గోగులదిన్నె గ్రామంలోని కంది పంటను ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. కంది పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి, ముఖ్యంగా ఎర్రి తెగులు ఉధృతి, దాని నివారణ చర్యల గురించి రైతులకు తెలిపారు. తదుపరి గోగులదిన్నె సచివాలయం యందు రైతులతో సమావేశం ఏర్పరచి వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా అందిస్తున్న పథకాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, రాయవరం రైతు సేవా కేంద్రం సిబ్బంది శివ కుమార్, సౌజన్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com